రూరల్ విద్యార్థుల ప్రతిభ

• ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన పలువురు విద్యార్థులు


సిరికొండ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు


ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులను అభినందిస్తున్న అధ్యాపకులు

సాక్షి నెట్‌వర్క్: ఇంటర్ ఫలితాల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. డిచ్‌పల్లి, సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని ప్రభుత్వ కళాశాలలు, గురుకులాలు, కేజీబీవీలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ఉత్తమ మార్కులు సాధించారు. ఈసందర్భంగా వారిని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అభినందించారు.

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 94శాతం, ద్వితీయ సంవత్సరంలో 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్‌లో శ్రీనిధి 444/470, గంగాభవాని 439/470, బైపీసీలో హరిప్రసన్న 403/440 మార్కులు, సీఈసీలో నితిన్ 472/500 మార్కులు సాధించారు. సెకండియర్‌లో ఎంపీసీలో దీప్తి 917/1000, బైపీసీలో స్నేహ 911/1000, సీఈసీలో కీర్తిక 854/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. సిరికొండ కామధేను జూనియర్ కళాశాలలో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య తెలిపారు. ఎంపీసీ ఫస్ట్‌ఇయర్‌లో నవీన 455, అక్షయ 451, గోదావరి 449, జ్యోత్స్న 447 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో వరుణ్ 918, బైపీసీలో నిఖిత 869, సీఈసీలో వైష్ణవి 888 మార్కులు సాధించారు.

ధర్పల్లి: మండలంలోని ఆదర్శ కళాశాల విద్యార్థులు ఇంటర్ సెకండియర్‌లో 93శాతం, ప్రథమ సంవత్సరంలో 89శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ తెలిపారు. ఎంపీసీ


ఎడ్ల సంజన 435/440
ఎంపీసీ ఫస్టియర్


కేటీ రాజశ్రీ 980/1000
బైపీసీ సెకండియర్


బి.ఆర్తి 460/470
ఎంపీసీ ఫస్టియర్


రచన 945/1000
ఎంపీసీ సెకండియర్

సెకండియర్‌లో రచన 945 సాధించి మండల టాపర్‌గా నిలిచింది. బైపీసీలో కేటి రాజశ్రీ 980 మార్కులు, కే. శ్రీజ, నామ చందన ఇద్దరూ 966 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఆర్తి 460 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా, ఎం.ప్రవళిక, డి.కీర్తనలు 452 మార్కులు పొంది ద్వితీయ స్థానం సాధించారు. అలాగే బైపీసీ ఫస్టియర్‌లో ఎడ్ల సంజన 435, కీర్తన 431 సాధించారు. సీఈసీ ఫస్టియర్‌లో నవీన్ 422 సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. సెకండియర్‌లో నందు 779 సాధించి కే మాధురి కళాశాల ప్రథమంగా నిలిచారు.

ఇందల్వాయి: మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 73 శాతం, ద్వితీయ సంవత్సరంలో 74 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీలత తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్‌లో మానిక 459, సెకండియర్‌లో పద్మ, అనుషలు 962 మార్కులు సాధించారన్నారు. బైపీసీ సెకండియర్‌లో పవిత్ర 952 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

మోపాల్: మండలంలోని కంజర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. గురుకుల కళాశాలలో ఫస్టియర్‌లో 86 శాతం, సెకండియర్‌లో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే కేజీబీవీలో ఫస్టియర్‌లో 93 శాతం, సెకండియర్‌లో 95శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఎస్‌వో అభినందించారు.

నిజామాబాద్‌అర్బన్: భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సూప్రిక ఎంపీసీ సెకండియర్‌లో 955 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ చిరంజీవి తెలిపారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని అయేషా జాబీన్ బైపీసీ సెకండియర్‌లో 971 సాధించినట్లు ప్రిన్సిపల్ నుస్రత్ జహాన్ తెలిపారు. ఎంపీసీలో రేణుక 926 మార్కులను సాధించినట్లు తెలిపారు.

ధర్మారం విద్యార్థులకు రాష్ట్రస్థాయి మార్కులు


కే.వైష్ణవి 438/ 440
బైపీసీ ఫస్టియర్


జీ.మేఘన 468/470
ఎంపీసీ ఫస్టియర్


టీ.లక్కీ 468/470
ఎంపీసీ ఫస్టియర్


ఆర్.రిషిక 467/470
ఎంపీసీ ఫస్టియర్


కే.స్రవంతి 987/1000
బైపీసీ సెకండియర్

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి అత్యున్నత మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.సంగీత తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్‌లో జీ.మేఘన, టీ.లక్కీ 468 మార్కులు, ఆర్.రిషిక 467, బీ.అశ్రిత 466 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపీసీలో కే.వైష్ణవి 438, ఎం. జోయ్‌సీ, టీ.కీర్తన, ఆర్.నైనిక 436 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ సెకండియర్ బైపీసీలో కే.స్రవంతి 987, టీ.దేవి 985 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంపీసీలో బీ.వర్ష, బీ.జయశ్రీ, పీ.అభినయ 979 మార్కులు, వై.సంధ్య, కే.అస్మిత 977 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ సెకండియర్‌లో 99 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ బీ.సంగీత, అధ్యాపకులు అభినందించారు.

మెరిసిన కేజీబీవీ బాలికలు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి కస్తూర్బా బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో బదావత్ రోజా 961, పోకల శివశ్రీ 939, స్వాతి 885, సాత్విక 882, హారిక 884 మార్కులు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ సవిత తెలిపారు. సెకండియర్ బైపీసీలో అన్నం శరణ్య 944, మచ్చర్ల వైష్ణవి 941, మాలోత్ మానస 899 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో నందిని 464, శైలజ 464, అక్షయ 461, దీక్షిత 460 మార్కులు సాధించారు. బైపీసీలో ఆర్తిక 434, జానకి 401 మార్కులు సాధించారు.


రోజా 961/ 1000
ఎంపీసీ సెకండియర్


శివశ్రీ 939/1000
ఎంపీసీ సెకండియర్


ఎన్.శైలజ 464/470
ఎంపీసీ ఫస్టియర్


ఎల్.నందిని 464/470
ఎంపీసీ ఫస్టియర్


కే.ఆర్తిక 434/440
బైపీసీ ఫస్టియర్

ఇంటర్‌లో స్టేట్ మార్కులు

సిరికొండ: మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు హైద్రాబాద్‌లోని నారాయణ కళాశాలలో చదివి స్టేట్ ర్యాంకులు సాధించారు. న్యావనంది గ్రామానికి చెందిన సామ స్నేహితరెడ్డి ఫస్టియర్ ఎంపీసీలో 468 మార్కులు సాధించింది. ఈమె తండ్రి సురేందర్‌రెడ్డి వ్యవసాయం చేస్తుండగా, తల్లి వనిత ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. రావుట్లకు చెందిన సుంకం వర్షిత్ నారాయణ కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్ చదువుగా 463 మార్కులు సాధించాడు.

ధర్పల్లి: మండల కేంద్రానికి చెందిన గంగారెడ్డి-విమల దంపతుల కూతురు వర్షికరెడ్డి హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కాలేజీలో ఫస్టియర్ ఎంపీసీ చదువగా 467 మార్కులు సాధించింది. తల్లిదండ్రులు వ్యవసా కుటుంబానికి చెందినవారు. తమ కూతురు అత్యుత్తమ మార్కులు సాధించినందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.


స్నేహితరెడ్డి 468/470
ఎంపీసీ ఫస్టియర్


వర్షిక రెడ్డి 467/470
ఎంపీసీ ఫస్టియర్

మాదిగల అభివృద్ధిని పట్టించుకోని మందకృష్ణ

సిరికొండ: మాదిగల అభివృద్ధి కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు మందకష్ణ మాదిగ ఏనాడు కృషి చేయలేదని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం పనిచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు అన్ని రాజకీయ పార్టీల నుంచి ఎంపీ టికెట్లను ఇప్పించడానికి మందకృష్ణ మాదిగ ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. ఇప్పుడైనా అన్ని రాజకీయ పార్టీలలో ఎమ్మార్పీఎస్ నేతలకు ఎంపీ టికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి పది సంవత్సరాలుగా మాదిగలను మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో యావత్ దళిత జాతీ కాంగ్రెస్‌కు ఓట్లు వేసి పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రూరల్ ఇన్‌చార్జి లింగంపల్లి పోషన్న, బచ్చపల్లి దేవయ్య, బొట్ల గంగారాం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు భూమన్న

బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ

సిరికొండ: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 23, 24న హైదరాబాద్ రీజినల్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు) మేజర్ లీగ్ బేస్‌బాల్ (ఎంఎల్‌బీ) అండర్ 12 ఛాంపియన్ పోటీలు జరిగాయి. పోటీల్లో సిరికొండ సత్యశోధక్ పాఠశాల జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. ఇటీవల నిజామాబాద్‌లో జరిగిన రౌండ్-1 మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఎంపిక పోటీలలో సత్యశోధక్ పాఠశాల జట్టు హైదరాబాద్ రీజియన్ స్థాయికి ఎంపికైంది. రీజినల్ స్థాయిలో లీగ్ దశలో సత్యశోధక్ పాఠశాల జట్టుతో పాటు 8జట్లు పాల్గొన్నాయి. మేజర్ లీగ్ బేస్‌బాల్ (ఎంఎల్‌బీ) కప్ ఇండియా ఇన్‌చార్జి అమెరికాకు చెందిన డేవిడ్ పాలేస్, ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ విజేత జట్టుకు ట్రోఫీ అందించి అభినందించారు. జట్టులో పాఠశాలకు చెందిన హేమంత్, శ్రీకాంత్, హర్షవర్ధన్, విశాల్, అన్వేష్, తిరుపతి, స్నేహిత్, శ్రీకాంత్, సాత్విక్, ప్రదీప్, హర్షిత్, అజయ్‌లు సభ్యులుగా, పాఠశాల పీఈటీ దండు అనిల్, బాదావత్ సంతోష్ కోచ్ మేనేజర్లుగా వ్యవహరించారు. జట్టు విజయంపై ప్రిన్సిపాల్ నర్సయ్య, జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, వినోద్, బొజ్జ మల్లేష్‌గౌడ్ హర్ష వ్యక్తం చేశారు. జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్చంట్ గంగామోహన్, సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.


విజేతగా నిలిచిన సత్యశోధక్ పాఠశాల జట్టు

బీజేపీ, బీఆర్‌ఎస్‌లతో అభివృద్ధి శూన్యం

• మాజీ మేయర్ ధర్మపురి సంజయ్



ఖలీల్‌వాడి: బీఆర్‌ఎస్, బీజేపీలు నిజామాబాద్‌ను ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ లోగల మున్నూరుకాపు కల్యాణమండపంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేయడంతో శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు గుణపాఠం చెప్పారని తెలిపారు. డీఎస్ హయాంలో నగరానికి గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రజలకు మంచినీటిని అందించారని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత, ఎంపీ అర్వింద్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. నగరంలో భూ కబ్జాలపై కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విచారణ చేపడుతుందన్నారు. క్రీడా ప్రాంగణ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎందరో క్రీడాకారులు రాణించారని అయినా ఇప్పటికీ నిజామాబాద్‌లో సరైన క్రీడా ప్రాంగణం లేకపోవడం విచారకరమన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని జిల్లా ప్రజలు గెలిపించాలని కోరారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి

ఆర్మూర్‌టౌన్: ప్రతిఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని సీఆర్‌సీ భవనంలో పార్లమెంట్ ఎలక్షన్-2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో టీఎల్ఎఫ్ సభ్యులకు ఓటు హక్కుపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రూప్‌లో ఉన్న మహిళలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం టీఎల్ఎఫ్ సభ్యులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఈఈ భూమేశ్వర్, సానిటరీ ఎస్సై మహేశ్, టీఎంసీ ఉదయ్‌శ్రీ, సీసీలు రాజలింగం ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కమ్మర్‌పల్లి: ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ, ఎంపీడీవో కార్యాలయాల్లో బుధవారం నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడారు. మండలంలో 911 మహిళా సంఘాలకు 9400 మంది సభ్యులు ఉన్నారని ప్రతి సభ్యురాలు, ఐకేపీ సిబ్బంది ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠాపన



నిజామాబాద్ రూరల్: మండలంలోని దుబ్బ పరిధిలోని పెద్దమ్మతల్లి ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఉత్సవాలు ముగిసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. దుబ్బ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు కాదపు శరత్ కుమార్, కార్యదర్శి పంచరెడ్డి చరణ్, బంటు అంజయ్య, భూపేందర్, వైశ్యాం, రాజేశ్వర్, భక్తులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి ఎమ్మెల్యే పూజలు



నిజామాబాద్ రూరల్: మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనపై సంతోషంగా ఉన్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యేను అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.

రామాలయంలో అన్నదానం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యాల్‌కల్‌లోగల కోదండ రామాలయంలో బుధవారం రాజరాజేశ్వర పౌర్ణమి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి నెలా పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు కొమ్మ సుధాకర్ గుప్తా, సంఘ సభ్యులు తెలిపారు.

యూనివర్సిటీ అధికారులపై ఫిర్యాదు

తెయూ(డిచ్‌పల్లి): సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా అడిగిన సమాచారాన్ని ఇవ్వకుండా ప్రైవేటు కళాశాలలకు వత్తాసు పలుకుతున్న యూనివర్సిటీ అధికారులపై తెయూ ఇన్‌చార్జి వీసీ బుర్రా వెంకటేషంకు ఫిర్యాదు చేసినట్లు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ బుధవారం తెలిపారు. యూనివర్సిటీలో సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. నిబంధనలు పాటించని ప్రైవేటు బీఈడీ, డిగ్రీ కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, వర్సిటీ పాలకమండలి నిర్ణయాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

పంట డబ్బులు చెల్లించాలని వినతి

డొంకేశ్వర్: విక్రయించిన పంట డబ్బులు త్వరగా చెల్లించాలని కోరుతూ శనగ రైతులు టీఎస్ సీడ్స్ కార్పొరేషన్ మేనేజర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. పంటను అమ్మి నెల రోజులు అవుతున్నా ఇంత వరకు డబ్బులు ఇవ్వలేదని, ఖరీఫ్ సాగు పెట్టుబడికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు. అధికారులు ఆలస్యం చేయకుండా పంట డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డీఎంను కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు ఉన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు



మోపాల్: మండలంలోని ముదక్‌పల్లిలో బుధవారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. పోటీల్లో మహారాష్ట్రతోపాటు ఇతర గ్రామాల నుంచి మల్లయోధులు తరలివచ్చారు. విజేతలకు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు. వీడీసీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,600	వెండి (కిలో)	86,000
22 క్యారెట్స్	68,820	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.50 టిల్లు స్కే్వర్(తెలుగు)-1.45, 7.30 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-4.35.10.30
స్క్రీన్-2	పారిజాత పర్వం(తెలుగు)-1.30 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-4.30.10.30 లవ్ యు శంకర్(హిందీ)-7.40
స్క్రీన్-3	హ్యాపీడేస్(తెలుగు)-10.30 .4.30, 10.30- టెనెంట్(తెలుగు) -1.40 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-1.10.7.25 టిల్లు స్కే్వర్(తెలుగు)-4.30 .10.25
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-1.40 (మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35
బడే మియా చోటే మియా(3డీహిందీ)-7.15	
స్క్రీన్-3	తెప్ప సముద్రం(తెలుగు)-1.40 పారిజాత పర్వం(తెలుగు)-4.35 గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)-7.30 మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.35
స్క్రీన్-4	హ్యాపీడేస్(తెలుగు)-1.30 లవ్ యు శంకర్(హిందీ)-4.50 టెనెంట్(తెలుగు)-7.30 మైదాన్(హిందీ)- 9.50
దేవి	టిల్లు స్కే్వర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్(తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)

క్లుప్తంగా

క్యాంపస్‌లో స్విమ్మింగ్ పూల్, జిమ్ ఏర్పాటు చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల కోసం జిమ్ సెంటర్, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయాలని గిరిజన శక్తి విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు వర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకిషన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు శ్రీనునాయక్ మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం స్విమ్మింగ్‌పూల్, జిమ్ సెంటర్‌తో పాటు క్రీడా పరికరాలు, ఇండోర్ క్రీడల నిమిత్తం తగిన ఏర్పాటు చేయాలని కోరారు. సంఘ నాయకులు శివనాయక్, మోహన్‌నాయక్, రాము తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్యనగర్‌లో శ్రీ శివాజీ మహారాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రంను జిల్లా జడ్జి పద్మావతి ప్రారంభించారు. సమితి అధ్యక్షుడు ముజ్జ లక్ష్మణరావు, సభ్యులు గడప రవి, గజానంద్, వేములవాడ దేవదాస్, నరేందర్, మెకానిక్ శ్రీనివాస్, సభ్యులు ఆర్‌ఎస్‌ఎస్ గంగ నరసన్న, అర్గుల సత్యం, బోర్గం వెంకటేష్, పంచిరెడ్డి రామ్, మనోజ్ కుమార్, గిరి, నవీన్ చారి, హరీష్ . శీను, లక్ష్మీనారాయణ కాలే, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ప్రకాష్ పాల్గొన్నారు.

నూతన పెన్షన్ స్కీం రద్దు చేసిన వారికే మద్దతు



నిజామాబాద్‌నాగారం: ఈపీఎస్ పెన్షనర్లకు కోర్టు తీర్పు ప్రకారంగా కనీస పెన్షన్, నూతన పెన్షన్ స్కీంను ఎవరైతే రద్దు చేస్తారో వారికే పెన్షనర్ల మద్దతు ఉంటుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్-రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. నాందేవ్‌వాడలోని సంఘ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సంఘ ప్రతినిధులు సిర్ప హనుమాండ్లు, ఈవీఎల్ నారాయణ, రాధా కిషన్, లక్ష్మీనారాయణ, అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఐడీసీఎంఎస్ ఇన్‌చార్జి చైర్మన్



డిచ్‌పల్లి: ఉమ్మడి ఇందూరు జిల్లా కో-ఆపరేటీవ్ మార్కెటింగ్ సొసైటీ (ఐడీసీఎంఎస్) ఇన్‌చార్జి చైర్మన్‌గా ఇంద్రసేనారెడ్డి (బీబీపేట్ సొసైటీ చైర్మన్) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఇంద్రసేనారెడ్డిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఐడీసీఎంఎస్‌ను లాభాల బాటలో నడిపించాలని సూచించారు.

మతోన్మాద పార్టీలను ఓడించాలి



ఖలీల్‌వాడి: రాబోయే ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద పార్టీలను ఓడించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ దేశాన్ని హిందూ దేశంగా మార్చి మతోన్మాదాన్ని ప్రేరేపించాలని చూస్తున్నారని ప్రజలు దాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు రమేష్‌బాబు, పెద్ది వెంకట్‌రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, వేషాల గంగాధర్, కొండ గంగాధర్, జంగం గంగాధర్, నన్నే షాప్, సుజాత, సూరి, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడే పోస్టర్ల ఆవిష్కరణ

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ నాయకులు మేడే పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ.. కోటగిరిలో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.